




ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 29-10-2025 | పేజీలు: 14


# రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి సంస్థ చిరు తోడ్పాటు

- విజవంతం అవుతున్న" మెగా జాబ్ మేళా" కార్యక్రమాలు
- త్వరలో కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆసిఫాబాద్ లలో "మెగా జాబ్ మేళా"



**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పంతో మెగా జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ ద్వారా కార్యరూపం దాల్చి విజయవంతంగా నడుస్తోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లుల ఆలోచనలతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో గత ఆరు నెలల కాలంలో 7 పట్టణాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాలలో 66,965 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా, వీరిలో 23,650 మందికి ఉద్యోగాలు లభించడం విశేషం. ఇంత భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించడం, పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడం బహుశా ఇదే ప్రథమం. 7 తరగతి మొదలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు గల వారితో పాటు, టెక్నికల్, మెడికల్, పారామెడికల్ తదితర అన్ని విద్యార్హతలు గల వారికి ఇక్కడ తమ అర్హతలకు తగిన ఉద్యోగాన్ని ఎంచుకునే అవకాశం

మిగతా 2లో

# వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య వ్యర్థాల నిర్వహణపై (బయో మెడికల్ వేస్టేజీ మేనేజ్మెంట్) అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్ లు, వ్యాధి నిర్ధారణ కేంద్రాలు, పశు ఆసుపత్రులు, వైద్య శిబిరాల్లో నుంచి నిరంతరం

మిగతా 7లో

# ఆటోలో మర్చిపోయిన బ్యాగు

**కష్టపడి తిరిగి బాధితుల కు అందించేలా కృషి చేసిన పోలీసులు బ్యాగులో ఐదు గ్రాముల బంగారు కమ్మలు,**

**పది తులాల వెండి ఆభరణాలు భద్రంగా బాధితులకు అప్పగించిన పోలీసులు**

**సిబ్బందిని అభినందించిన ఆది లాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి)**




ఒక ఆటోలో బ్యాగును మరిచి పోయిన బాధితులకు తిరిగి ఆ టో డ్రైవర్, పోలీసులు అప్ప గించి తమ నిజాయితీనిచాటు కున్నారు. ఆదిలాబాద్ సబ్ కం ట్రోల్ పరిధిలో విధులు నిర్వర్తి స్తున్న ఏ ఆర్ఎస్ఐఎల్ దినకర్ వద్దకు బాధితురాలు సునీత ఉట్నూర్ ఎక్స్ రోడ్డు నివాసి, దీ పావళి పండుగ నిమిత్తం సొం త ఊరు మహారాష్ట్రకు వెళ్లి ట్రైన్ ద్వారా తిరిగి వచ్చి రైల్వే స్టేషన్ నుండి ఆటోలో బస్టాండ్ కు వచ్చింది. ఈ క్రమంలోఆటో లో తన బంగారు, వెండి ఆభర ణాలు కలిగిన బ్యాగును మరి చి పోయింది. ఈ విషయంపై వెంటనే ఆదిలాబాద్ బస్టాండ్ లో ఉన్న పోలీస్ సబ్ కంట్రోల్లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పం దించిన ఏ ఆర్ ఎస్సై ఎల్ దిన కర్, మహిళ కానిస్టేబుల్ అపర్ణ లు కలిసి బాధితురాలు సునీత పిల్లలు తెలిపిన ఆధారాల ప్ర కారం ఆటో కొరకై అన్వేషించ గా ఆటోడ్రైవర్ జావిద్ నిజా యితీగా ఉంటూ తిరిగి తన బ్యాగును సబ్ కంట్రోల్ పోలీ సులకు ఇవ్వగా, వీరందరూ బాధితురాలికి తిరిగి బ్యాగును అప్పగించారు. ఈ విషయమై విధి నిర్వహణలో నిజాయితీ, త్వరగా స్పందించి, ఆటో కై అ న్వేషించి దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేసిన సిబ్బందిని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# దహెగాం మండలం గేర్రే గ్రామాన్ని పర్యటించి, సందర్శించిన ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు, నీలాదేవి.

- కుల దురహంకార హత్య శ్రావణి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొనిన్యాయం చేయాలి...
- శ్రావణి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి...
- ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవికి వినతి పత్రం...
- సిపిఎం పార్టీ ప్రజా సంఘాలు,ఆదివాసీ, గిరిజన సంఘము, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఆధ్వర్యంలో....

# 30 ఏళ్లుగా జరగని అభివృద్ధిని 5 యేండ్లలో జరిపి చూపిస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు

**ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు**



మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): మంచిర్యాలలో గత 30 ఏళ్లుగా జరగని అభివృద్ధిని 5 యేండ్లలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు జరిపి చూపిస్తున్న నేత అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు ప్రచారం చేస్తున్నారు .మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు అనారోగ్య రీత్యా చికిత్స పొందుతున్న సందర్భంగా ఆయనపై వస్తున్న ఇతర పార్టీల నుంచి , ఇతర వర్గాలనుంచి వస్తున్న వ్యతిరేక ప్రచారం పై కౌంటర్ ఇస్తున్నారు . మిత్రులారా... గత 30 ఏళ్లుగా మంచిర్యాలలో లో జరగని అభివృద్ధి ఈ 5 యేండ్లలో జరిపి చుపించాలనే తపన నిశ్చయము, దృఢ సంకల్పము మన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు కు ఉందని, దానికి అనుగుణంగా, దాని మొదటి అడుగు ఈ పట్టణం లోని కాలేజి రోడ్డు ,గోదావరి నదికి సమీపంలో మహాప్ర స్థానము"ను నిర్మించి , ఆది కేవలము 12 నెలల లోపు పూర్తి చేసి రికార్డు నెలకొలిపి పలువురి ప్రసంశలు పొందారని అన్నారు .లక్షెట్టి పేట లో తాను చదివిన స్కూల్, కాలేజి , వైద్యం పరంగా పట్టణం లో 30 పడకల ఆసుపత్రి ఇవన్నీ కూడా కేవలము తాను ఎమ్మెల్యే గా ఎన్నిక అయిన 12 నెలల లోపు అన్ని హంగులతో కార్పొరేట్ కు తగ్గని విదంగా ప్రతీ దాంట్లో నాణ్యత తో కూడిన పనితనం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు దృఢ సంకల్పనికి నిదర్శనమని అన్నారు .అలాగే మచిర్యాల పట్టణం మెయిన్ రోడ్డు ఆధునికరణ , విత్ అండర్ గ్రౌండ్ సిస్టం డ్రైనేజీల నిర్మాణాలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు అని తెలిపారు. అలాగే ఐ.బి .చౌరస్తా దగ్గర మనకు ఒక హై క్వాలిటీ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణం , సినివాస గార్డెన్స్ నుంచి ఐబి వరకు 6 లైన్ల రోడ్డు పనులు ఇప్పటికే మొదలు ఐన కొన్ని మంచి పనులని తెలిపారు . ఇవన్నీ కేవలము 15 నెలల లోపు చేసినవని, అంతే కాకుండా సాయికుంట లో నర్సింగ్ కళాశాల , క్రీడా స్టేడియం , ముల్కల్ల దగ్గర మహిళా భవన్, అలాగే వేంపల్లి దగ్గర 30 ఎకరాల్లో ఇండస్ట్రియల్ హబ్ ,అందులో ఐటి పార్క్, ఆటో నగర్ అన్నారు .పట్టణం లోని బస్సు స్టాండ్ వద్ద బాలుర అండ్ బాలికల ఉన్నత పాఠశాలలు కట్టి 50 ఏళ్ళు దాటినవి, వాటి స్థానంలో కొత్త వాటిని కట్టించడానికి ప్రణాళికలు ,అంతే కాదు లక్షెట్టి పేట లో లిఫ్ట్ ఇరిగేషన్, సోలార్ ప్లాంట్ , "మహిళా సాగరికత స్కీం , రెబ్బనపల్లి లో ఒక గొప్ప ఇంటిగ్రేటేడ్ స్కూల్ తదితర ఇలాంటి అభివృద్ధి పనులు ఒక ఎమ్మెల్యే గా ప్రేమ సాగర్ రావు చేయబోయే కొన్ని పనులన్నారు . ముందు తరాన్ని గుర్తు పెట్టుకొని ప్రజలకు ఏమి కావాలో అవన్నీ చేసి తిరుతాడని, నిస్వార్ధ సేవకునిగా దృఢ నిశ్చయముగా ఉన్న నాయకుడని , గత 2 నెలల నుంచి అనారోగ్య కారణంగా మనకు దూరంగా ఉన్న ప్రజల అవసరాలు మరిచిపోలేదని, దానికి ఉదాహరణ రెండు రోజుల నుంచి పట్టణం లో ట్రాఫిక్ సంవరింపు ఇతర పన్లని అన్నారు . తొందర్లోనే అన్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు సంపూర్ణ ఆరోగ్యం తో మన ముందుకు వస్తాడని ఆ దేవుణ్ణి మేము ప్రార్థించేదని, ఇది మాత్రమే అని అయన చల్లగా ఉంటేనే మన మంచిర్యాల నియోజక వర్గం ,పట్టణం బాగుపడతదని వారు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు





## అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల జాతర..

బెల్లంపల్లి, అక్టోబర్ 28( ప్రజాజ్యోతి): బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్‌బస్తీలో భక్తి సందడి మోగింది.శ్రీ శ్రీ శ్రీ భూ లక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్ల బొడ్రాయి పంచమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పోచమ్మ బోనాల జాతర వైభవంగా జరిగింది. బస్తీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్రాయి నుండి పోచమ్మ దేవాలయం వరకు డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ఊరేగింపుగా భారీ ర్యాలీగా సాగారు. సంప్రదాయ వేషధారణలో మహిళలు, యువతులు నృత్యాలతో జాతర వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.అమ్మవారి నామస్మరణతో, భక్తి గీతాలతో హనుమాన్‌బస్తీ అంతటా పండుగ శోభ, భక్తులు ఒకరినొకరు పూలతో స్వాగతిస్తూ, పూజలతో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది

# రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి సంస్థ చిరు తోడ్పాటు

దక్కింది. హైదరాబాద్ ప్రాంతం నుంచి ఒక్కొక్క జాబ్ మేళా కార్యక్రమంలో వంద నుంచి 250 వరకు పలు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. మైకుల ద్వారా, పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడంతో ఈ జాబ్ మేళా కార్యక్రమాలు మారుమూల గ్రామాలు, పట్టణాల్లో ఉన్న యువతను విశేషంగా ఆకర్షించాయి, యువతీ యువకులు వేలాదిగా తరలి రావడంతో పట్టణ ప్రాంతాలు ఒక ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారని జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువత, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశంసలు కురిపించారు. మంత్రులు, ప్రజాప్రతినిధుల చొరవతో భారీగా విజయవంతం అవుతున్నాయి .ఈ జాబ్‌మేళా కార్యక్రమాలను సంబంధిత ఏరియాల మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. దీంతో ఈ కార్యక్రమాల నిర్వహణ గురించి ప్రతీ గ్రామంలో విస్తృత ప్రచారం జరిగింది. వారు విస్తృతంగా నిర్వహించిన ప్రచారం వల్ల పెద్ద సంఖ్యలో యువత ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాలను ఏప్రిల్ 21వ తేదీన మధిర నుంచి ప్రారంభి ంచారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సారథ్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 5 వేల మంది పాల్గొనగా 2 వేల 3 వందల మందికి ఉద్యోగాలు లభించాయి. అదే నెల 27వ తేదీన భూపాలపల్లిలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సారథ్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 3 వేల 5 వందల మంది పాల్గొనగా 2 వేల మందికి ఉద్యోగాలు లభించాయి. ఇక మే 18 న గోదావరిఖనిలో నిర్వహించిన జాబ్ మేళాలో 5 వేల వంద మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 3 వేల 29 మందికి ఉద్యోగాలు లభించాయి. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, సంస్థ చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మే 24 న వైరా పట్టణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో భారీగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 12 వేల మందికి పైగా పాల్గొనగా 4 వేల 41 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, తదితరులు పాల్గొన్నారు. కాగా అక్టోబర్ 25 న రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్ నగర్ లో నిర్వహించిన అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమంలో 20 వేల 5 వందల మంది యువత పాల్గొన్నారు. వీరిలో 4 వేల 574 మందికి ఉద్యోగాలు లభించాయి. అలాగే 26 న ఆదివారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మొత్తం 14 వేల 318 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా వీరిలో 4 వేల 611 మందికి ఉద్యోగాలు లభించాయి. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి రాగమయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదే రోజు బెల్లంపల్లిలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 6 వేల 547 మందికి పైగా



నిరుద్యోగ యువత ఈ కార్యక్రమానికి తరలివచ్చారు కాగా 3 వేల 95 మందికి ఇక్కడ ఉద్యోగాలు లభించాయి.

**సింగరేణి ఏర్పాట్లపై సర్వత్రా హర్షం : సిఎండి ఎన్. బలరామ్....**

సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఈ భారీ మెగా జాబ్ మేళా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించింది. స్టాల్స్ ఏర్పాటు, ప్రచారం, భోజనం, హైదరాబాద్ నుంచి విచ్చేసిన ప్రైవేటు కంపెనీల ప్రతినిధులకు సౌకర్యాలు, మంచినీటి వసతి, సింగరేణి అధికారులు ,ఉద్యోగులు, సింగరేణి సెక్యూరిటీ, రెస్క్యూ విభాగం వారి సేవలను ప్రజా ప్రతినిధులు, హాజరైన నిరుద్యోగ యువత ప్రత్యేకించి కొనియాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా సింగరేణి ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో నిర్వహించే సామాజిక బాధ్యత కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని సంస్థ చైర్మన్ , ఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగ మేళాలకు సంస్థ సంపూర్ణ సహకారం అందించనుందని, ఈ ద్వారా స్థానిక యువతకు, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి తన వంతు సహకారం అందిస్తుందని , త్వరలోనే కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో మెగా ఉద్యోగ మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిఎండి వివరించారు .

# గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలి



✦ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం జిల్లాలోని గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను రోడ్లు భవనాల శాఖ డి. ఈ. సజ్జత్ భాషా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్
- 2 ఈనెల 30న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందు ను జయప్రదం చేయాలి




**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి):** ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ),మంచిర్యాల జిల్లా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్ లు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ),మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మంగళవారం సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్ష-కార్యదర్శి దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 614 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు . గత టిఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు . 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధుల విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని , అంతే కాదు పేద, మధ్యతరగతి విద్యార్థులకు చదువుకునేందుకు ఆ నాటి రాజశేఖర్ రెడ్డి హయాంలో తీసుకొచ్చిన స్కాలర్షిప్ పథకంలోని పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేస్తామని ఇచ్చిన మాటను అమలు జరపాలని తక్షణమే పెండింగ్ లో స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు . ఏదైతే దసరా సెలవులకు ముందు ప్రైవేట్ యాజమాన్యాలతో చర్చలు జరిపి 12 వందల కోట్లలో దసరా సెలవులలో 3 వందల కోట్లు, దీపావళి సెలవులకు ముందు 3 వందల కోట్లుతో పాటు డిసెంబర్ నెలలో 6 వందల కోట్లను విడుదల చేస్తామని ఇచ్చిన హామీని నెర వేర్చాలని, విద్యార్థులకు న్యాయం చేయాలనీ భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ)గా ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రభుత్వాన్ని కోరుతున్నమన్నారు .స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయకపోతే భవిష్య త్తులో ఉద్యమాలు, పోరాటాలతో ప్రజాపాలన ప్రభుత్వానికి మంచి గుణపాఠంతో పాటు వివిధ కార్యక్రమాలతో పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు . అదేవిధంగా ఈనెల 30 న జరిగే రాష్ట్రవ్యాప్తంగా బందు కు సంబంధించి డిగ్రీ ప్రభుత్వ, డిగ్రీ కళాశాలలు, ప్రొఫెషనల్ కళాశాలలో డిప్లమో కళాశాల, యూనివర్సిటీలు ప్లాని బంధుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హర్షవర్ధన్, ప్రతీక్, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని,

**తాండూర్, అక్టోబర్ 28 : ప్రజాజ్యోతి:** జిల్లాలోని పంచాయతీ అధికారులు, కార్యదర్శులు విధుల్లో అలసత్వం వహిస్తూ పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల జిల్లా పంచాయతి అధికారి డీ వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు. మంగళవారం తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఐబీతో పాటు పలు కాలనీల్లో పర్యటించిన డీపీవో పలు విధుల్లో పేరుకుపోయిన చెత్త అపరిశుభ్రమైన వాతావరణాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేసారు. చెత్త రోడ్లపై వేసిన పలు దుకాణాల యజమానులకు జరిమానాలు విధించారు. చెత్త రోడ్లపై వేయద్దని వారికి సూచనలు చేశారు.మురుగు కాలువలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని, పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని, చెత్తను బయట వేసే దుకాణదారులను గుర్తించి వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది. అనంతరం సుబద్ర కాలనీలో ఉర్దూ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, ఎంపీపీఎస్ పాఠశాలను తనిఖీ చేసి ఎంపీడీవో కార్యాలయంను సందర్శించారు. డీపీవో వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అనిల్ కుమార్, కార్యదర్శి దొంద దివాకర్ ఉన్నారు.

# డిసిఎం వ్యానును ఢీకొట్టిన టిప్పర్ ...



**తాండూర్ అక్టోబర్ 28( ప్రజాజ్యోతి):** తాండూర్ మండలం కిష్టంపేట ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో గల సర్వీసు రోడ్డుపై నిలిచి ఉన్న ఐచర్ వ్యానును సోమవారం రాత్రి వెనుక వైపు నుండి టిప్పర్ ఢీ కొట్టింది. ప్రమాదంలో టిప్పర్ ముందు భాగము, డీసీఎం వ్యాను వెనుక భాగము ధ్వంసం అయ్యాయి. టిప్పర్ క్లీనర్ వైపు క్లీనర్ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఐచర్ వ్యానును ఢీ కొట్టిన వెంటనే టిప్పర్ డ్రైవర్ పరారయ్యాడు. సర్వీసు రోడ్డుపై రెండు వైపుల ఇలాంటి వాహనాలను నిలపకుండా ముందస్తు చర్యలు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అర్ధరాత్రి రెండు గంటలకు ఈ ప్రమాదం జరగడంతో స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ సిబ్బంది తోఅక్కడికి చేరుకోవడం జరిగింది .రెండు వాహనాలు ఇరుకుపోవడంతో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా సుమారు రెండు గంటలపాటు శ్రమించి వాటిని తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ల గౌడ్

**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ల గౌడ్ కోరారు .ఈనెల 31న తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోయి ఉండే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ల గౌడ్ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సన్నాక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న ఈనెల 31 నుంచి నవంబర్ 25 వరకు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 31న జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీలో పార్టీలకు అతీతంగా యువత పాల్గొనే విధంగా భాజపా యువమోర్చా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. భారతదేశానికి 17, ఆగస్టు, 1947 స్వాతంత్రం వస్తే తెలంగాణ ప్రజలు మాత్రం 13 నెలలు అధికంగా నిజాం పాలనలో బానిసలు గా ఉన్నారని 1948 సెప్టెంబర్ 17 న నిజాం చెర నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ కు మనం ఎంతైనా రుణపడి ఉన్నామని, ఆయన 150వ జయంతిని ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు , కృష్ణమూర్తి , ఉపాధ్యక్షులు జోగుల శ్రీదేవి , పట్టి కృష్ణ , కార్యదర్శులు వైద్య శ్రీధర్ , రామగొని మహేందర్ గౌడ్ , సీనియర్ నాయకులు కాసెట్టి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు కుర్రి చక్రవర్తి, గద్దం స్వామి రెడ్డి, అమీర్శెట్టి రాజు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

✦ జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీప తివారి

**రెబ్బెన సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :** ప్రభుత్వం విద్య రంగాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న పెయింటింగ్, తరగతి గదుల మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా విద్యార్థులను అవసరమైన సౌకర్యాలను కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ నిర్వహణ పగడ్బందీగా చేపట్టాలని తెలిపారు,, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన తరగతులను నిర్వహించాలని, వార్షిక పరీక్షలకు ఇప్పటి నుండే సన్నద్ధం చేయాలని తెలిపారు, అనంతరం విద్యార్థులను సబ్జెక్టులలో పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎంపీడీఓ ను సన్మానించి నమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**వాంకిడి,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రం లోని ఎంపీడీఓ ఆఫీస్ లో నూతనంగా వచ్చిన ఎంపీడీఓ పాటిల్ జ్యోష్ణ వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నూలే నారాయణ ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛము ఇచ్చి సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాంకిడి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కార్ పేంటు, సీనియర్ నాయకుడు కొబ్రాగడే విలాస్ సామెల గ్రామ అధ్యక్షులు రేపాక నాగభూషణం, టికానంద్, సామల రమేష్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి సేవలు అందించాలి - జిఎం రాధాకృష్ణ..

**మందమర్రి, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):** మందమర్రి డిస్పెన్సరీని సందర్శించిన జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ. ఏరియా లోని కే.కే డిస్పెన్సరీని మంగళవారం జిఎం రాధాకృష్ణ ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. సింగరేణి ఉద్యోగులకు ఎల్లవేళలా మంచి వైద్య సేవలు అందించాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, మరియు ఐ.ఈ.డి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆకాంక్షిత బ్లాక్ లో చేపట్టిన పనులపై పురోగతి సాధించాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా క్రైమ్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:** ఆకాంక్షిత బ్లాక్లో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలంలో చేపట్టిన పనులపై పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి తిర్యాణి మండలంలో చేపట్టిన కార్యక్రమాలపై విద్య, వైద్య, శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్ లో భాగంగా తిర్యాణి మండలంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి పనుల పురోగతిపై పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులు, కంప్యూటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రోగులతో పాటు వచ్చే వారి కోసం వెయిటింగ్ గదుల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరికరాలు, ఆరోగ్య కార్యకర్తలకు ట్యాబులు పంపిణీ, సిద్ధమైన నీరు అందించేందుకు ఆర్. ఓ. ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి



కేంద్రాలలో మౌలిక వసతులు, నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యత శిక్షణ అందించడం, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మండలంలో చేపట్టవలసిన పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరెడ్డి, విద్యాశాఖ ప్రణాళిక సమన్వయకర్త ఆబిద్ అలీ, తిర్యాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్, పంచాయతీరాజ్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పత్తి రైతులు కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తిని సిసిఐ కి అమ్మడానికి తీసుకురావాలి



మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి సహాబుద్దీన్

**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని పత్తి రైతులు తప్పనిసరిగా కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకొని మాత్రమే వారి పత్తిని సిసిఐ కి అమ్మడానికి తీసుకురావాలని మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి సహాబుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని జన్నింగ్ రెండు జిన్నింగ్ మిల్లులు మహేశ్వరి కాట్స్, తాండూరు( బెల్లంపల్లి ), వెంకటేశ్వర జన్నింగ్ మిల్లు, దండేపల్లి (లక్షట్టిపేట ) నాలో నవంబర్ 3 నుంచి సీసీఐ వాళ్లు పత్తిని కొనుగోళ్లను ప్రారంభిస్తా రని తెలిపారు. పత్తి రైతులు పూర్తిగా ఎండిన పత్తిని మరియు పత్తిలో 8 శాతం తేమ మించకుండా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తాము పండించిన పత్తిని తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు .ఈ విషయాన్ని మంచిర్యాల జిల్లాలోని ప్రతి పత్తి రైతు గమనించాలని కోరారు.



## బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ రాష్ట్ర ప్రముఖుల చేతుల మీదుగా జె కే డి బుక్ అందుకున్న మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

**మంచిర్యాల, 28, అక్టోబర్ ( ప్రజా జ్యోతి):** హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం లో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా బిఎస్పి పార్టీ నాయకులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ రాష్ట్ర ప్రముఖులు, బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ అత్తర్ సింగ్ రావు, సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ ఎం బాలయ్య, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నాగిళ్ల దయానంద రావు, స్టేట్ కోఆర్డినేటర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యవేక్షకులు నిషాని రామచంద్రము, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ చేతుల మీదుగా జన కళ్యాణ్ దివస్ బుక్ ను బిఎస్పి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అందుకున్నారు. మంచిర్యాల జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు కాదాసి రవీందర్, నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, గాజుల శంకర్, ఎన్ రెడ్డి తిరుపతి, కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## టీఆర్పీ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా మహేష్ వర్మ, రాంటెంకి శ్రీనివాస్

**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా అధ్యక్ష,కార్యదర్శులుగా మహేష్ వర్మ, రాంటెంకి శ్రీనివాస్ లను టీఆర్పీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్సీ న్యామించారు . ఈ మేరకు లేఖ విడుఅల చేశారు . తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంస్థ గత నిర్మాణాన్ని బలోపేదడం చేయడంలో భాగంగా టిఆర్పి జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శుల మొదటి జాబితాను విడుదల చేయడం జరిగింది. ఇందులో ఇందులో మంచిర్యాల జిల్లా తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, నిజామాబాద్, మహబూబ్నగర్, సిద్దిపేట, వరంగల్, హనుమకొండ, జనగాం ,ఖమ్మం లను కలిపి 11 జిల్లాల టిఆర్పి పార్టీ జాబితాను విడుదల చేయడం జరిగింది. మీరంతా పార్టీకి అంకితభావంతో ఉంటూ నిబద్ధతతో పనిచేసి పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని పార్టీ అధ్యక్షుడు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న లేఖలో కోరారు. బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తా : మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ...

తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా నన్ను నియమించిన టీఆర్పీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ కి తన హృదయపూర్వక కృతజ్ఞతలని మంచిర్యాల జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు మహేష్ వర్మ మంగళవారం తెలిపారు .నాపై నమ్మకంతో నాకు అప్పగించిన ఈ బాధ్యతలను నిజాయితీగా నిర్వహించి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను, ఎజెండాను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి, రాజ్యాధికారం సాధించేంత వరకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నానన్నారు . నన్ను నమ్మి నాకు





బాధ్యతలు అప్పగించడం లో సహకరించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్, హరిశంకర్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్,సంగెం సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్, తోటి మిత్రులకు, మంచిర్యాల జిల్లా పార్టీ నాయకులకు, తీన్మార్ మల్లన్న అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలన్నారు.

**బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతా: పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్.**

జిల్లా వ్యాప్తంగా టీఆర్పీ పార్టీ బలోపేతానికి కృషి చేసి బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రాంటెంకి శ్రీనివాస్ తెలిపారు . నెన్నెల మండలం మారుమూల ప్రాంతమైన కోణంపేటకు చెందిన తనను తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక చేసినందుకు ఉమ్మడి జిల్లా ఇంచార్జి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ కు , తనను నమ్మి పదవి ఇచ్చిన రాష్ట్ర కార్యవర్గానికి,ముఖ్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

## దహెగాం మండలం గేర్రే గ్రామాన్ని పర్యటించి, సందర్శించిన ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు, నీలాదేవి...

**చింతలమానేపల్లి:అక్టోబర్ 28,(ప్రజాజ్యోతి):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలో తలండి శ్రావణి కుల దురహంకార హత్యకు గర్భిణీ స్త్రీ రెండు ప్రాణాలను బలి కొన్న శివర్ల సత్తయ్య కుటుంబాన్నికి యావగార శిక్ష విధించాలి, శ్రావణి కుటుంబానికి తగు న్యాయం చేయాలని,దహెగాం మండలం గెర్రె గ్రామంకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి కి, సిపిఎం పార్టీ, ప్రజా సంఘాలు తెలంగాణ ఆదివాసీ, గిరిజన సంఘాలు, డివై ఎఫ్ ఐ, కేవీప్స్, అద్వా, ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది,

**మా ప్రధాన డిమాండ్స్ :**

1. శ్రావణితో పాటు కడుపులో ఉన్న పాప కూడా హత్యకు గురయ్యారు. కావున రెండు హత్యలకు సంబంధించిన కేసులు పెట్టాలి.
2. ఎఫ్ఐఆర్ లో కుటుంబ సభ్యుల పేర్లు లేవు. అందరి పేర్లు పెట్టాలి.
3. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేయాలి.
4. శ్రావణి భర్త అయిన శేఖర్ పాత్ర ఉంది, కావున శేఖర్ ను కూడా అరెస్ట్ చేయాలి.
5. వెంటనే జిల్లా కలెక్టర్ గా మీరు గ్రామాన్ని సందర్శించాలి.
6. గెర్రె గ్రామంలో అవగాహన నదస్సులు ఏర్పాటు చేయాలి.
7. శ్రావణి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.
8. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి.
9. శ్రావణి కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలి.
10. శ్రావణి కుటుంబానికి 5 ఎకరాల భూమిని ప్రభుత్వం



ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి,

11. కుల దురహంకార ఆగడాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

12. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా అధికారులు నిర్వహించాలి.. వీటిని పరిష్కరించాలని,ఇట్టి విషయం పై కమిషన్ సానుకూలంగా స్పందించిమీరు కోరిన డిమాండ్స్, ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కారం అయే దిశగా చొరవ తీసుకుంటున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం కాగజ్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ముంజం ఆనంద్ కుమార్,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నేర్పెల్లి అశోక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కన్న, మండల అధ్యక్షులు సిడా%శీ% శంకర్, మండల కమిటీ సభ్యులు నైతం అంజన్న, సిడాం శంకర్, కట్టేకొల్ల హనుమంతు, దాసరి శంకర్, కోడెల పోషం, మేకల శంకర్, మాజీ సర్పంచ్ కోడెల బానక్క మరియు శ్రావణి తల్లి తండ్రులు తలండి, అనూష,చెన్నయ,పాల్గొన్నారు.



## మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు చిత్ర పటానికి పాలాభిషేకం

**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావుకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న నస్పూర్ కార్మికులకు గత ఐదు సంవత్సరాల నుంచి పీఎఫ్ లో అవకతవకల కారణంగా వారి అకౌంట్లో పిఎఫ్ డబ్బులు పడకపోవడంతో వారి వారి జీతంలో నెలకి 2 వేలు కట్ అవుతున్నందున ఈ విషయాన్ని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావుకు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, అదేవిధంగా పలుమార్లు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లకు కూడా విన్నవించడం జరిగిందన్నారు . ఈ విషయమై కమిషనర్ తమ నాయకుడు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు తో మాట్లాడడం జరిగిందన్నారు . ఎల్లవేళలా కార్మికుల పక్షాన ఉండి నడిపించిన నాయకుడు కాబట్టి వీలైనంత తొందరగా వీరి అకౌంట్లో పిఎఫ్ డబ్బులను జమచేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు . తాను అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఉన్నా కూడా కార్మికులకు న్యాయం చేకూరాలని కమిషనర్ తో మాట్లాడి పీఎఫ్ డబ్బులు కార్మికుల అకౌంట్లో జమ కావాలని చెప్పడంతో మున్సిపల్ కమిషనర్ పిఎఫ్ అధికారులను పిలిపించి కార్మికుల సమక్షంలో 70 లక్షల చెక్కును అందజేసినట్లు తెలిపారు .ఈ సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు . ఇందుకోసం కృషి చేసిన సంఘ గౌరవ అధ్యక్షులు సుదమల హరికృష్ణ కు కూడా కార్మికులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యల వెంకటి, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శ్యాంకుమార్, అవుల శ్రీనివాస్, సి పెల్లి చిన్న సత్తయ్య, రాజేశం, గణేష్ ,విజయ్ ,సాగర్, సత్యం, సాదిక్, బక్కమా రజిత, జ్యోతి, రమేష్ ,లష్మి, లింగయ్య, రాజేందర్, రాజు లు పాల్గొన్నారు .

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా– మాదకద్రవ్యాల ముప్పుపై వ్యాసరచన పోటీలు...

**వాంకిడి, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా వాంకిడి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలలో”మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఏ విధంగా దూరంగా ఉండాలి”అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్సై మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు ఒకసారి అలవాటయితే జీవితాన్ని - చీకటిలోకి నెడతాయి. పోలీసులు మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో ముందుండి పోరాడు తున్నామ, అలాగే యువత కూడా జాగ్రత్తగా ఉండి ఈ ప్రమాదకర అలవాట్లను పూర్తిగా దూరం పెట్టాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు



**నస్పూర్,అక్టోబర్ 28, ప్రజా జ్యోతి:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి. సి. పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాదు%-%కరీంనగర్%-చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బాసర%-%లక్సెట్టిపేట్ రహదారిపై (రాష్ట్రీయ రహదారి%-%24) ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నందున భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాలాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలనీ, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్ళు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భాగీరథ పైప్‌లైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్ %౮% బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు, డ్రైవర్లు, ప్రజలను రోడ్డు భద్రత నియమాలపై చైతన్య పరచాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యతను పెంచుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవాలి



జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 28( ప్రజా జ్యోతి):** నైపుణ్యతను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సుప్రభాతం పాఠశాలలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం క్రింద నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ -ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా నైపుణ్యత శిక్షణ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ జి ఎం ఎం, సాహితీ సంస్థ వారు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ శిక్షణలో కంప్యూటర్ ఆంగ్లభాషపై అవగాహన, ఇతర నైపుణ్యతలపై ఇచ్చే శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని, జీవితంలో స్థిరపడాలని తెలిపారు. దేశంలో ప్రైవేటు రంగంలో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. అంతరం అభ్యర్థులకు నైపుణ్యతా శిక్షణ కిట్లను అందజేశారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరాం, తహసిల్దార్ మధుకర్, ఈ జి ఎం ఎం, సాహితీ సంస్థ ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు






# సదరం శిబిరాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ టౌన్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:** దివ్యాంగుల ధ్రువపత్రం పునరుద్ధరణ, నూతన ధ్రువపత్రాల కొరకు జిల్లాలో చేపట్టిన సదరం శిబిరాలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని సందర్శించి అభ్యర్థులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులకు ధ్రువపత్రాలు అందించేందుకు సదరం శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, అర్హత కలిగిన దివ్యాంగులకు ధ్రువపత్రాలు జారీ చేయడంలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. అంగవైకల్య నిర్ధారణ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని, శిబిరానికి వచ్చే దివ్యాంగులు, సహాయకుల కొరకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అర్హతలు కలిగిన వారందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సావర్ ఖేడలో పాము కాటుతో మహిళ మృతి

**వాంకిడి,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):** కెరమెరి మండలంలోని సావర్ ఖేడ గ్రామంలో మోహర్లే సంధ్యారాణి (25) అనే మహిళ మంగళవారం పొలంలో పనులు చేస్తుండగా పాము కాటు వేయడంతో తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో ఉండగా, మార్గమధ్యంలోనే ఆమె మృతిచెందింది. మృతురాలికి ఇద్దరూ పిల్లలు, అందులో ఒక సంవత్సరం వయసున్న ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ విషాద ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వ్యాపార సంస్థల్లో స్థానికులకు మొండి చెయ్యి

**కొమురం భీం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాపార సంస్థల్లో స్థానికులకు ప్రాధాన్యత లేకపోవడం జిల్లా సహజ సంపద లో జిల్లాలో ఉన్నవారికి దక్కకుండా వేరే వారికి చోటు లభించడంతో జిల్లా అభివృద్ధి ఆమడ దూరంలో ఉందనడంలో సందేహం లేదంటున్న స్థానిక వ్యాపారస్తులు ఇక్కడున్నటువంటి నియమ నిబంధనాలను తుంగలో తొక్కుతూ అభివృద్ధికి తూట్లు పొడుస్తున్న చూస్తూ ఉండిపోవడమే తప్ప మన సంపద మన వ్యాపారం మన వాటా అని అడగలేని పరిస్థితి ప్రభుత్వం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గల వ్యాపారాల్లో స్థానికులకు ప్రాధాన్యత కల్పించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరిన స్థానికులు





# నైపుణ్యతను పెంచుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 28( ప్రజా జ్యోతి ):** నైపుణ్యతను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సుప్రభాతం పాఠశాలలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం క్రింద నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ -ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా నైపుణ్యత శిక్షణ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ జి ఎం ఎం, సాహితీ సంస్థ వారు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ శిక్షణలో కంప్యూటర్ ఆంగ్లభాషపై అవగాహన, ఇతర నైపుణ్యతలపై ఇచ్చే శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని, జీవితంలో స్థిరపడాలని తెలిపారు. దేశంలో ప్రైవేటు రంగంలో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. అంతరం అభ్యర్థులకు నైపుణ్యతా శిక్షణ కిట్లను అందజేశారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరాం, తహసిల్దార్ మధుకర్, ఈ జి ఎం ఎం, సాహితీ సంస్థ ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు

# వైద్య వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

వైద్య వ్యర్థాల సేకరించి, ప్రభుత్వం నిర్ధారించిన శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి, నిర్వీర్యం చేయాలని అన్నారు. ఆసుపత్రుల నిర్వాహకులు నిబంధనల ప్రకారం ప్రత్యేకంగా వైద్య వ్యర్థాలు సేకరించాలన్నారు. వైద్య వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా బయట పారివేయరాదని అన్నారు. ఇలా చేస్తే పర్యావరణానికి ఎంతో ప్రమాదం కలుగుతుందని చెప్పారు. ఇందుకు గాను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా కాలుష్య నియంత్రణ అనుమతులు కలిగి ఉండాలని వివరించారు. అనుమతుల గడువులు ముగిస్తే ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకుంటూ ఉండాలని తెలిపారు. అనుమతులు లేని, రెన్యువల్ చేసుకొని ఆసుపత్రులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వైద్య, మున్సిపల్ శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి





**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 28( ప్రజా జ్యోతి ):** నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీ వార్డు నెంబర్ 1 లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, గృహ నిర్మాణ శాఖ పి. డి. వేణుగోపాల్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కొరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు కేటాయించి గూడు కల్పిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పథకంలో లబ్ది పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి ప్రారంభించడానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ఉచితంగా ఇసుకను అందిస్తుందని, నిర్దేశిత విస్తీర్ణంలో నిర్మించుకున్న ఇండ్లకు బిల్లులు విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతిరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై క్షేత్రస్థాయిలో సందర్శించి లబ్ధిదారులకు అవసరమైన సూచనలు అందించాలని, నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం ఆర్థికంగా వెనుకబడిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మండల సమాఖ్య ద్వారా రుణ మంజూరు చెక్కును అందజేశారు కార్యక్రమంలో మండల తహసిల్దార్ మధుకర్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఐ కె పి సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కార్యాలయంలో సమా చార హక్కు చట్టం సెక్షన్ 4(1)( బి) ప్రకారం 17 అంశాలకు కూడిన స్వచ్ఛంద సమాచారం పొందు పరిచాలి



**సిర్పూర్ (టి) అక్టోబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండల కేం ద్రంలో సమాచార హక్కు రాష్ట్ర స్థాయి శిక్షకులు రాంటెంకి కృష్ణ పర్యటనలో భాగంగా ఒక ప్రకట నలో మాట్లాడుతూ! రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.అదేవిధంగా సహ చట్టం - 2005 ద్వారా ప్రభు త్వం చేసిన ప్రతి పనిని ప్రజలు తెలుసుకునేందుకు, ప్రభుత్వ కార్యక్రమాలు,పథకాలు అమలు విధానాన్ని, నిధుల ఖర్చుల వివ రాలు తెలుసుకునేందుకు పారద ర్శకత, జవాబుదా రితనంతో ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా సేవలుఅందించా లని అన్నారు.సహ చట్టం ప్రజలు ప్రశ్నించేందుకు కల్పించిన హక్కు అని అన్నారు. భారత ప్రభుత్వం పార్లమెంట్ ద్వారా 12 అక్టోబర్ 2005 తేదీన సహ చట్టాన్ని దేశ మంతట అమలులోకి వచ్చిందని అన్నారు.సమాచార హక్కుచట్టం- 2005 సెక్షన్ 6(1) ప్రకారం పౌరు లు దరఖాస్తు చేసుకుంటే,సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల్లో సమా చారం ఇవ్వాలని,దరఖాస్తు దారులు కోరిన సమాచారం వ్యక్తి ప్రాణానికి లేదా స్వేచ్ఛకు సంబం ధించినట్లయితే దరఖాస్తు అందిన 48 గంటల్లోపు సమాచారం ఇవ్వా లని, కోరిన సమాచారం సెక్షన్ 4(4) ప్రకారం స్థానిక అధికార భాషలో ఇవ్వాలని చట్ట ప్రకారం ఉందన్నారు.నిర్ణీత గడువులోపు సమాచారం ఇవ్వనట్లయితే సెక్షన్ 19(1) ప్రకారం సంబంధిత శాఖపై అధికారి కి మొదటి అప్పీల్ మరియు సెక్షన్ 19(3) ప్రకారం సమాచార హక్కు కమిషన్ కు రెండో అప్పీల్ చేయవచ్చన్నారు. పారదర్శకత, జవాబుదారితనం లక్ష్యంగా వచ్చిన ఈ సహ చట్టం పకడ్బందీగా అమలు కావాలంటే ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్షన్ 4(1)(బి) ప్రకారం 17 అంశాలతో కూడిన స్వచ్ఛంద సమాచారం పొందుపరచాలని అన్నారు. అదేవిధంగా సామాన్య ప్రజలకు సమాచారం అందు బాటులో ఉండే విధంగా సెక్షన్ 5 (1) (2) (3) ప్రకారం గ్రామస్థాయి నుండి మండల,నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రభుత్వ యంత్రాంగం అధికారులు సహ చట్టంలోని సెక్షన్(4)నీ సక్రమంగా అమలు చేస్తే పౌరులు సమాచా రం కోసం దరఖాస్తులు చేయాల్సి న అవసరం ఉండదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో సమా చార సూచిక బోర్డులు పూర్తి స్థాయిలో లేవన్నారు. కొన్ని చోట్ల ఉన్నప్పటికీ అసంపూర్తిగానే ఉన్నాయని దీనితో దరఖాస్తు దారులు ఎవరికి దరఖాస్తు చేయా లో అర్థం కావడం లేదన్నారు. ఇలాంటి చర్యల వలన పారదర్శ కత ఎలా అమలు అవుతుందో ఇక్కడే అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం,అధికారు లు చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం ప్రజలకు సహ చట్టంపై అవగాహ న కల్పించేందుకు సదస్సులు నిర్వ హించాలి కానీ నిర్లక్ష్యం వహిస్తుందన్నారని అన్నారు. దరఖాస్తుదారులకు నిర్ణీత గడు వులోగ సమాచారం ఇవ్వడం లేదన్నారు.సమాచార దరఖాస్తు దారుల వివరాలను బహిర్గతం చేస్తున్నారని అన్నారు.ప్రత్యక్షంగా పరోక్షంగా చట్టాన్ని నీరుగార్చేందు ప్రభుత్వ యంత్రాంగం,అధికారు లు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అట్టి అధికారులపై రాష్ట్ర సమా చార కమిషన్ నందు కమిషనర్లు కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతు న్నారన్నారు. నామమాత్రంగానే విచారణ చేపట్టి చేతులు దులు పుకుంటున్నారన్నారు. సమాచార హక్కు చట్టాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంద న్నారు.మేధావులు,విద్యావేత్తలు, సహ చట్టం కార్యకర్తలు సహ చట్టాన్ని కాపాడుకుంటూనే, చట్ట బలోపితానికి మరియు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**




**ఆసిఫాబాద్ టౌన్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ కుమురం మాంతయ్య, కాగజ్ నగర్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సుద్దాల దేవయ్య, కుడ్మెత విశ్వనాథ్ లతో జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, ప్రాథమిక సహకార, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం వారి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, ఆయా కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ కనీస మౌలిక వసతులు, టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల ఎత్తు ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలి, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా వ్యవసాయం విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఆరిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. పత్తి కొనుగోలులో ఈసారి కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నందున ప్రతి రైతుకు అవగాహన కల్పించడం, రైతుల వివరాలను యాప్‌లో నమోదు చేయడం జరిగింది. వరకు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో కొనుగోలు జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయించారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం యూరియా వ్యవసాయ అధికారులు సమన్వయంతో వ్యవహరించారు అందించడం అభినందనీయమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో వరి ధాన్యం, పత్తి కొనుగోలులో చురుకుగా వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పనిచేయాలని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాలలో 1, దహెగాంలో 1 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి గ్రాట్యూటీ చెల్లింపు కేసులో పురోగతి

**గ్రాట్యుటీ చెల్లింపు కేసులో హైకోర్టు న్యాయవాది భరత్ కుమార్ మరో విజయం**



**మంచిర్యాల ,28,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** సింగరేణిలో సుదీర్ఘ కాలం పనిచేసి 1.జనవరి,2017 నుంచి 28,మార్చి .2018 మధ్య కాలంలో రిటైర్డ్ అయిన సింగరేణి కార్మికుల తరపున గ్రాట్యుటీకి సంబంధించిన అప్పీలు కేసులో న్యాయవాది భరత్ కుమార్ తన వాదనలను వినిపించి విజయం సాధించారు. పని చేసిన కాల వ్యవధిలో సింగరేణి అధికారులకు సింగరేణి సంస్థ 20 లక్షల గ్రాట్యుటీ న చెల్లించగా, కార్మికులకు మాత్రం 10 లక్షల సీలింగ్ గ్రాట్యుటీ ని మాత్రమే సింగరేణి సంస్థ చెల్లించడం జరిగింది. ఈ విషయాన్నీ సవాలు చేస్తూ గత సంవత్సరం జులై నెలలో అసిస్టెంట్ లేబర్ కమీషనర్(సెంట్రల్, హైద్రాబాద్) దృష్టికి తీసుకుకెళ్ళడం జరిగింది. చట్ట ప్రకారం సింగరేణి అధికారుల మాదిరిగానే ఇవ్వాలని న్యాయవాది వాదనలు విన్న కమీషనర్ సింగరేణి విశ్రాంత కార్మికులకు 20 లక్షల ను సీలింగ్ లిమిట్ గ్రాట్యుటీ (గ్రాట్యుటీ %ూా్% 1972) చట్ట ప్రకారం చెల్లించవల్సిందిగా ఈ సంవత్సరం జనవరిలో ఉత్తర్వులు జారీ చేశారు . వాస్తవానికి సింగరేణి సంస్థలో అనాదిగా వస్తున్న సర్క్యులర్ల ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని ఉన్నప్పటికీ, ఎటువంటి ఆదేశాలు జారీ చేయకపోవడం గమనార్హం. ఈ విషయాన్ని న్యాయవాది భరత్ కుమార్ అప్పిలేట్ అధికారి (డిప్యూటీ .సిఎల్ సి) హైదరాబాద్ ముందు కార్మికుల తరపున ఈ సవత్సరం మార్చ్ నెలలో అప్పీలు చేయడం జరిగింది. వాదనలు విన్న అప్పీలేట్ అధికారి గ్రాట్యుటీ పెంపుదలపై సింగరేణిలో నేటికీ అమలు లో ఉన్న సర్క్యులర్స్ ఆధారంగా గ్రాట్యుటీ చెల్లించవల్సిందిగా నిర్ణయించారు. 1.జనవరి,2017 నుంచి 28,మార్చి .2018 మధ్య కాలంలో రిటైర్డ్ అయిన సింగరేణి క కార్మికులకు సింగరేణి సంస్థలో నేటికీ అమలులో ఉన్న సర్క్యులర్స్ ఆధారంగా పెంపుదలతో కూడిన గ్రాట్యుటీని చెల్లించవల్సిందిగా అప్పీలేట్ అధికారి ఆగస్ట్ నెలలో తమ ఆర్డరులో ఉత్తర్వులు జారీ చేసారు. గ్రాట్యుటీ చెల్లింపు అనేది ఉద్యోగి లేదా కార్మికుని హక్కని , గ్రాట్యుటీ చెల్లింపు ఉద్యోగి రిటైర్ అయిన వెంటనే చెల్లించవలెనని, ఈ కేసులో సింగరేణి సంస్థ నేటికీ కార్మికులకు లకు గ్రాట్యుటీ చెల్లించనందుకు, ఉద్యోగికి రావాల్సిన గ్రాట్యుటీ పెంపుదలమీద 10 శాతం రిటైర్ అయిన మరుసటి రోజు నుంచి లెక్కించి కార్మికునికి చెల్లించవలసిందిగా తన ఆర్డరులో అప్పిలేట్ అధికారి కూడా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆర్డరులో ఇచ్చిన ఆదేశానుసారంగా ఏఎల్సి ఇచ్చిన ఆర్డరు పై విశ్రాంత కార్మికులకు 20 శాతం నుంచి -30 శాతం మధ్య అధిక గ్రాట్యుటీ పెంపుదల వర్తింపచేస్తుందని న్యాయవాది భరత్ కుమార్ తెలిపారు. గౌరవ అప్పిలేట్ అధికారి ఆదేశానుసారం “అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సెంట్రల్ హైద్రాబాద్” తేది 15,అక్టోబర్ ,2025 నగ్రాట్యుటీ రూల్స్ (1972), రూల్ (18)ప్రకార. ఫారం (ఎస్ ) జారీ చేయడం జరిగింది. ఈ ఫారం లో విశ్రాంత సింగరేణి కార్మికులకు గ్రాట్యుటీ పెంపుదల అప్పిలేట్ అధికారి ఆదేశానుసారంగా, మంజూరు చేయవలసిందిగా సింగరేణి అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ విజయానికి తన సీనియర్ హైకోర్టు న్యాయవాది ఎస్ . సురేందర్ రెడ్డి సహకారం , యూనియన్ లీడరు మరియు విశ్రాంత కార్మికుడైన పిచ్చేశ్వరరావు, తన తోటి కార్మికులైన సుదర్శన్, సారంగపాణి ల కృషి ఎంతో ఉందని, వీరితో పాటుగా ప్రతి విశ్రాంత సింగరేణి కార్మికుల ప్రోత్సాహం ఉందని న్యాయవాది భరత్ కుమార్ సవినయంగా తెలిపారు. కాగా ఈ విజయంతో సింగరేణి గ్రాట్యుటీ చెల్లింపు కార్మికుల కుటుంబాలలో ఆనందోత్సహాలు వెల్లివిరిసాయని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య అభిప్రాయ పడ్డారు .



# పెరిక భవనం స్థలం కోసం శ్యామ్ నాయక్ కు వినతి

**ఆసిఫాబాద్ టౌన్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్‌ని ఆఫీస్ లో కలిసిన పెరిక సంఘం నాయకులు పెరిక భవనం కోసం స్థలం మంజూరు కొరకు వినతి పత్రం ఇచ్చినారు. ఇట్టి విషయం గురించి శ్యామ్ నాయక్ సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినారు. వినతి పత్రంఇచినవారిలో పెర్క సంగం అద్యక్షులు ముత్యం రాజయ్య ఉపాధ్యాకులు చుంచు శ్రీనివాస్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ నిజాం తధితరులు ఉన్నారు

# శ్రీ మహా పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ తల్లి మాల ధారణ వేసిన భక్తులు

**సారంగాపూర్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్టాపన నవంబర్ 7 శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్ ,ఇంచార్జి ఈ ఓ భూమయ్య అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వేదపండితులు చంద్రశేఖర్ శర్మ ఆద్వర్యంలో ఆలయంలో మంగళవారం భక్తులు అడెల్లి పోచమ్మ దేవి దీక్ష మాలను స్వీకరించారు. ఆసక్తి గల భక్తులు నేడు బుధవారం కూడా దీక్షను తీసుకోవచ్చని అన్నారు. నవంబర్ 3 సోమవారం నుండి 7 శుక్రవారం వరకు సహస్ర కలశాభిషేకం, శత చండీ యాగం,విగ్రహ ప్రతిష్టాపన ఆలయ ప్రారంభోత్సవం జరుగుతయాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవదాయశాఖ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ నిర్మల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.దేవదాయ సహాయ కమిషనర్ దేవదాయ ధర్మ శాఖ అదిలాబాద్ ఆదేశాల మేరకు జరుపుతున్నట్లు దేవస్థాన కార్యాలయ అధికారి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అమ్మవారి మాల ధారణ వేసిన వారిలో ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, అడెల్లి తాజా మాజీ సర్పంచ్ సముద్రాల సుచిరిత రాజేశ్వర్, అడెల్లి పోచమ్మ ఆలయ మాజీ చైర్మన్ మాధవ్ రావ్, పిల్లి శేఖర్, లక్ష్మి నారాయణ గౌడ్ , మోతేవర్ లక్ష్మణ్, యువకులు తదితరులు ఉన్నారు.



## మొంథా తుఫాను ప్రభావంతో ప్రజలు కష్టాలలో ఉంటే స్పం దించి సహాయ చర్యలు చేపడుతున్న సూరిశెట్టి గంగయమ్మ



**సిర్పూర్ (టి) అక్టోబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం అనకాపల్లి జిల్లా మునగపాక మండలం ఉమ్మలా డ గ్రామ సర్పంచ్ సూరిశెట్టి గంగ యమ్మ (ఎస్.ఆర్) మొంథా తుఫాను ప్రభావంతో ప్రజలు అల్లా డుతుంటే వెంటనే స్పందించి కష్టాల్లో ఉన్న ప్రజలకు చర్యలు చేపట్టారు. మునగపాక మండ లంలోని ఉమ్మలాడ గ్రామంలో తుఫాన్ వర్షాల కారణంగా చెట్లు విరిగి పడడంతో నడవడానికి వెళ్లడానికి వీలు అక్కడి పరిస్థితి అధ్వాన్నంగా ఉండడంతో ఈ భయానక దాపుర స్థితిని చూడ లేక కమ్మరి ఇళ్లల్లో,పూరి గుడిసె లలో నివసిస్తున్న ప్రజలను గమ నించి ఎలమంచిలి నియోజక వర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆదేశాల మేరకు మున పాక మండల తహసిల్దార్,ఉమ్మ లాడ గ్రామ సర్పంచ్ సూరిశెట్టి గంగాయమ్మ తక్షణమే స్పందించి కూటమి నాయకులతో కలిసి పూరి గుడిసెలలో నివసిస్తున్న వారిని పరామర్శించారు. వారికి ఏ ఇబ్బంది కలగకుండా వారి జాగ్రత్త కొరకు సురక్షిత ప్రాంతాలకు తర లించడానికి విలేజ్ వర్కింగ్ కమిటీ చైర్మన్ సూరిశెట్టి రామ కృష్ణ సూచించడంతో ఇంకా ఎవరైనా ఉంటే తెలియజేయాలని అన్నారు రైతులకు,పాడి రైతులకు బయట కి వెళ్ళిన వారందరి కొరకు జాగ్రత్త తీసుకోవాలని,అదేవిధంగా పశు వులను చెట్లు, కరెంటు స్తంబాల సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని ,చిన్న పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. అకాల,వర్షాల మొంథా తుఫాన్ కారణంగా భూమిలోని నీరు కలు షితమైనందు వలన వ్యాధులను ఎదుర్కొనేందుకు గోరువెచ్చని నీళ్ళను తాగాలని కోరారు. ఈ భారీ తుఫాన్ లో ప్రజలు కష్టాలు పడుతుంటే ఇబ్బందులు పడు తుంటే వారి ఇబ్బందులను తెలు సుకుని వర్షంలో తడుస్తూ ప్రజల కు సహాయ చర్యలు చేపట్టడం వారి బాధలను తీర్చే విధంగా సహాయం చేసేందుకు రాత్రనక పగలనక పనిచేసి ప్రజల మదిలో నిలిచిన సర్పంచ్ సూరిశెట్టి గంగ యమ్మ సేవలను కొనియాడుతూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శభాష్ సర్పంచ్ శభాష్ ప్రెసిడెంట్ ఇలా ప్రజల్లోమంచి పేరు పొందడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఒక ఉమ్మలాడ గ్రామ సర్పంచ్ సూరిశెట్టి గంగయమ్మ (ఎస్.ఆర్)కు,గ్రామ అభివృద్ధిలో ప్రధాన భూమిక, ప్రధాన పాత్ర పోషిస్తు గ్రామఅభివృద్ధి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సూరిశెట్టి రామ కృష్ణ (ఎస్.ఆర్)కే దక్కిందనడంలో ఎటువంటి సందేహం లేదని గ్రామ స్తులు వారిని అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లను అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధి కారులు

**సిర్పూర్ (టి)ఆర్ఎస్ పార్టీ నాయకులు**



**సిర్పూర్ (టి) అక్టోబర్ 28, జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయ కులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్య దర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమా ర్ ఆదేశాల మేరకు తాహసిల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఆదివాసి గిరిజన గ్రామమైన పోసిగూడ గ్రామంలో మంజూరైన ఇంద్రమ్మ ఇండ్లను ఫారెస్ట్ అధికా రులు అడ్డుపడడం హేయమైన చర్య అని వెంటనే వారికి ఇల్లు కట్టుకోవడానికి అనుమతి కల్పిం చాలని తహసిల్దార్ రహీముద్దీన్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆర్ ఎస్పీ యువసేన నాయకులు షేక్ చాంద్ మాట్లాడుతూ! తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని గిరిజన ఆదివాసులకు ఆత్మగౌరవంతో బ్రతకడానికి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసినప్పటికీ వారికి ఫారెస్ట్ అధికారులు అడ్డంకులు సృష్టిస్తూ ఇండ్లు నిర్మించకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నా రు. ఆదివాసులపై ఫారెస్ట్ అధికా రుల దౌర్జన్య కాండం నివసిస్తూ వ్యక్తం చేస్తూ తాహసిల్దార్ కార్యా లయం ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం,నాయ కులు,జిల్లా అధికారులు స్పందించి పోసిగూడ గ్రామ ఆదివాసులకు న్యాయం చేయాలని కోరారు. పోసి గూడ గ్రామస్తులకు మంజూ రైన ఇందిరమ్మ ఇండ్లను కట్టుకోవడా నికి అనుమతి కల్పించాలనిఅన్నా రు.గ్రామస్తులపై ఫారెస్ట్ అదికారు ల దౌర్జన్యాన్ని ఖండిస్తు అటవీ శాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోసిగూడ గిరిజన ఆదివాసి గ్రామస్తులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి అనుమతి కల్పించి సహకరించా లని గ్రామ ప్రజలతో కలిసి తాహ సిల్దా ర్ రహీముద్దీన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్య క్రమంలో ఆర్ఎస్పి యువసేన నాయకులు షేక్ చాంద్, ముట్టు పటేల్, భీమ్ రావు, లేటు పటేల్, జెల్ల అశోక్, నందాజి,చౌదరి సం తోష్, గ్రామ పెద్దలు, వివిధ గ్రామా ల ఆదివాసి గిరిజనులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్య కొనుగోళ్లలో రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు ధర లభించేలా అధికారులు కృషి చేయాలి

**సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**

**సిర్పూర్ (టి) అక్టోబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో ఈ రోజు వానా కాలం వరి కొను గోళ్ల ప్రారంభిస్తున్న సందర్భంగా సమీక్షా సమావేశంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్(టి) ఎమ్మె ల్యే డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు పూర్తిస్థాయి గిట్టుబాటు ధర అందేలా కృషి చేయాలని అన్నారు.యూరియా కొరత ఉన్న సమయంలో వ్యవ సాయ అధికారులు సమర్థవంతం గా పని చేశారని, అదే చొరవతో రైతులకు పూర్తి స్థాయిలో సహక రించాలని కోరారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లాకలెక్టర్ వెంక టేష్ దౌత్రే, అడిషనల్ కలెక్టర్ దేవి డ్,సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా,డీఆర్ఓ లోకేష్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ జోయల్ జసింత్,జిల్లా వ్యవసా య అధికారి వెంకటి, డీసీఎంఎస్ చైర్మన్ కుమురం మాంతయ్య, కాగజ్ నగర్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు దేవయ్య,విశ్వనా థ్, మండల వ్యవసాయ అధికా రులు, ఏఈఓలు పాల్గొన్నారు.



## దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**సిర్పూర్ (టి) అక్టోబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం పట్టణం లోని ఆదర్శ్ నగర్ లోని సుప్రభా త్ పాఠశాల ఆవరణలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన నూతన స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించ దానికి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే,,సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, పాల్గొని సిర్పూర్(టి)శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే మాట్లాడుతూ! స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను నిరుద్యోగులు సద్వి నియోగం చేసుకుని తమ నైపు ణ్యాలకు పదును పెట్టాలని, తద్వారా ఉపాధి పొందవచ్చని తెలిపారు. సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ! పూర్తిస్థాయి స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను కాగజ్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేయడానికి సహకరించిన రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలి పారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభు త్వాల భాగస్వామ్యంతో ఏర్పాటై న స్కిల్ ట్రైనింగ్ సెంటర్ వల్ల గ్రామీణ మరియు పట్టణ నిరుద్యో గులు ఉచితంగా వసతి, భోజనం సౌకర్యం నైపుణ్య శిక్షణ పాటు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అనంతరం సిర్పూర్(టి) శాసన సభ్యులు డా పాల్వాయి హరీష్ బాబు స్కిల్ ట్రైనింగ్ సెం టర్ లో సెలెక్ట్ అయిన యువతీ యువకులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఈడి ఈజీఎంఎం ఎమ్ఏ కృష్ణన్, డీఆర్డిఓ పీడీ దత్తరావు, ఎమ్మార్వో మధుకర్,పాఠశాల చైర్మన్ ఘన పురం మురళీధర్,రిటైర్డ్ హెచ్ఎం తోట వినోద్ తదితరులు పాల్గొ న్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

**కంటి శుక్లాలు ఉన్నవారు కంటి చూపు మందగించిన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రజా బంధు ఫౌండేషన్ అధ్యక్షులు పాల్వాయి హరీష్ బాబు**



**సిర్పూర్ (టి) అక్టోబర్ 28 ప్రజాజ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి,)నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం ప్రజా లైఫ్ కేర్ ఆస్పత్రిలో ప్రజాబంధు ఫౌండే షన్ నిర్వహిస్తున్నటువంటి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఈరోజు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 62 మందిని పరీక్షించగా అందులో 33 గురికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని , కంటి శు క్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోగలరని ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షులు సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు అన్నారు.

# జనన బరువు ఆధారంగా శిశు మరణాల విశ్లేషణ చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో నవజాత శిశు మరణాలను తగ్గించే దిశ గా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఆరోగ్య శాఖ, వైద్యాధి కారులతో సమావేశం నిర్వహిం చారు. బిబి నగర్ ఎయిమ్స్ ప్రొఫెసర్ తనిగై నాథన్ జిల్లాలో గత నెలలో నమోదైన శిశు మ రణాల గణాంకాలు, జనన బ రువు ప్రకారం విభజన, సంబం ధిత గ్రామాలు, తల్లుల ఆరోగ్య వివరాలు, తీసుకున్న చర్యలు తదితర అంశాలను వివరిం చారు. అనంతరం కలెక్టర్ మా ట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో పట్టణ, గ్రామీణ ప్రాం తాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో నమోదైన నవ జాత శిశు మరణాలపై సమ గ్రంగా విశ్లేషణ చేయాలని సూ చించారు. ఐసిఎంఆర్ సంకల్ప్ లో భాగంగా నవజాత శిశువు ల మరణాల సంఖ్య 10 కంటే తక్కువ రావాలని, ముఖ్యంగా జనన బరువు ఆధారంగా శిశు మరణాల సంఖ్యను విభజించి కారణాలను గుర్తించాలని సూ చించారు. తల్లుల పోషకాహా రం లోపం, గర్భధారణ సమ యంలో వైద్య పరీక్షలు చేయిం చుకోకపోవడం, అనారోగ్య పరి స్థితుల్లో సమయానికి వైద్య సే వలు అందకపోవడం వంటి కా రణాల వల్ల తక్కువ బరువు తో పుట్టిన శిశువుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వ యంతో ముందస్తు జాగ్రత్త చ ర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రతి పీహెచ్సీ, సబ్ సెం టర్ స్థాయిలో తల్లుల ఆరోగ్య స్థితి, హిమోగ్లోబిన్ స్థాయి, ఆ హారపు అలవాట్లు, ఐరన్ ఫో లిక్ యాసిడ్ వాడకం, పోషకా హార పంపిణీ వంటి అంశాలను సమీక్షించి రిస్క్ కేసుల జాబి తా తయారు చేయాలని సూ చించారు. ఏఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ప్రతి గర్భిణీ త ల్లిని గుర్తించి, సమయానికి వై ద్య పరీక్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం అందించ డంలో చురుకుగా వ్యవహ రిం చాలని ఆదేశించారు. ఈ స మావేశంలో ట్రైనీ కలెక్టర్ స లోని చబ్రా, జిల్లా వైద్యాధికారి డా. రాథోడ్ నరేందర్, రిమ్స్ డై రెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, వై ద్యులు అనంత్ రావ్, ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పాల్గొన్నారు.

# రైతులు పండించిన, మొక్క జొన్న పంటని వెంటనే కొను గోలు చేయాలి

**రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** రైతులు పండించిన మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలని రైతు స్వ రాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న డిమాండ్ చే శారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలం కేంద్రంలోని మార్కె ట్ యార్డ్ కి రైతులు తీసుకొ చ్చిన మొక్కజొన్న పంట ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అతి త్వరలో మొక్క జొన్న కొనుగోలు చేపట్టే వి దంగా నాఫెడ్, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలోని పిఏసిఎస్ ద్వా రా కొనుగోలు చేపట్టే విధంగా అధికారులు చొరవా చూపాల ని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న పేర్కొన్నారు. గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన అతి భారీ వర్షాలకు అతి తీవ్రంగా వివిధ రకాలైన పత్తి, సోయా బిన్ మొక్కజొన్న, పంటలు నష్టపోయిన సందర్భం కని పిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం న ష్టపోయిన పంటకి ప్రతి ఒక ఎ కరాకి పదివేల రూపాయలు నష్టపరిహారం ఇస్తానని హామీ ఇచ్చారు కాని ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు పంట నష్ట ప రిహారం ఇచ్చిన దాఖలాలు క నిపించడం లేదని ఆయన అ న్నారు. ప్రస్తుతం రైతులు పం డించిన పంటలకి రెట్టింపు పె ట్టుబడి పెట్టిన, పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం పెరిగిందని, రైతు లు పండించిన పంట పూర్తిగా కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. మొక్క జొన్న పంటకి మద్దతు ధర రూ 2400 లు ఉంటే ఇదే పం టని ప్రయివేట్ మార్కెట్ వ్యా పారస్తులు ఒక క్వింటాల్ కి 2000 వేల రూపాయలకే కొను గోలు చేసి రైతులను పీడించుక తింటున్నారని ఆయన ఆవేద న వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులు పం డించిన పంటలని అతి త్వర లో కొనుగోలు చేపట్టాలని రా ష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. ఇందులో వివిధ రకాలైన పంటలను పండించిన రైతులు ఆత్రం భీంరావ్, విజయ్ నంద్, భారీఖ్ రావ్, రంజిత్, తదిత రులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పో టీలు నిర్వహించాలి

**మాజీ డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ డిఎం డబ్లు ఓ కు వినతి**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** భారతదేశంలో జాతీయ విద్యా దినోత్సవం, నవంబర్ 11న లే దా అంతర్జాతీయ విద్యా దినో త్సవం, ప్రపంచవ్యాప్తంగా జన వరి 24న జరుపుకుంటారు. భారతదేశ తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజా ద్ గౌరవార్థం భారతదేశ జాతీ య విద్యా దినోత్సవం స్థాపిం చబడింది, అయితే అంతర్జాతీ య దినోత్సవం, అభివృద్ధి, శాంతి కోసం విద్య యొక్క ప్రా ముఖ్యతను తెలియ పరుస్తూ జిల్లా కేంద్రంలోనీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిం చాలని ఈ కార్యక్రమాన్ని ఘ నంగా జరుపాలని మంగళ వా రం డిఎం డబ్లు కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, వారి బృందం పాల్గొన్నారు.





# అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పది ఎస్సై శ్రీ కాంత్

**సారంగాపూర్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సారంగాపూర్ మండలం నుండి స్వచ్ఛందంగా 65 యువకులు ముందుకు వచ్చి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేసిన వారికి పోలీస్ శాఖ నుండి అభినందించారు. ప్రమాదాలు ఎప్పుడైనా జరగచ్చని దాతలు ఇచ్చిన రక్తం వారికి అందించడం వల్ల ఆ సమయంలో దాతలు ఇచ్చిన రక్తం వారికి సమయంలో అందుతుందని ప్రాణాలు రక్షించిన వాళ్ళం అవుతామని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యూత్ సభ్యులు గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపీడీవోలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 ,( ప్రజాజ్యోతి ):** గ్రూప్– పరీక్షల్లో అర్హత సాధించి, ఇటీవలి జిల్లాలోని నాలుగు మండలాలకు కేటాయించబడిన నలుగురు ఎంపీడీవోలు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను సోమవారం రాత్రి, వారి కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో విధులు, బాధ్యతలు గురించి వివరించారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పథకాలన్నీ అర్హులైన పేదలందరికీ అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కష్టపడి పని చేస్తూ, విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని, ఉద్యోగ జీవితంలో భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సోయా పంట కొనుగోలు ప్రారంభం





**లక్ష్మణ చాంద, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో నేటి నుండి సోయా కొనుగోలును ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ సోం భీమారెడ్డి, వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ తెలిపారు. రైతులు పండించిన సోయపంటను తొందరగా కొనుగోలు చేసేలా చూడాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలను డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు దృష్టికి తీసుకొచ్చినట్లు వారు తెలిపారు. కావున రైతులకు ప్రభుత్వం సోయాబీన్ పంటకు 5, 328 రూపాయల చొప్పున మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. కాబట్టి రైతులు తమ పంటను దళారుల వద్దకు వెళ్లి మోసపోక ప్రభుత్వ మార్కెట్ యార్డ్ లోనే అమ్ముకోవాలని తెలిపారు.

# సెంట్రింగ్ యూనిట్ శిక్షణను సద్వినియోగం చేసుకొనే మహిళ లకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత

**ఆదిలాబాద్ జిల్లా డిఆర్డిఓ రాథోడ్ రవీందర్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** సెంట్రింగ్ యూనిట్ శిక్షణను సద్వినియోగం చేసుకునే మ హిళలకు వారి కుటుంబ సభ్యు లకు ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి ప్రధాన్యత కల్పిస్తామ ని ఆదిలాబాద్ జిల్లా డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గ్రామీణ పేద రిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యం లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారిచే స్వయం స హాయక సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ఆరు రో జుల శిక్షణ కార్యక్రమంలో భా గంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని టీటీడీసీలో మంగళవా రం రెండవ రోజు శిక్షణ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా డిఆర్ డి ఓ రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ శిక్షణ కు హాజరైన మహిళా సంఘ స భ్యులు, వారి కుటుంబ సభ్యు లు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవడం ఒక అదృష్టంగా భావించాలని, ఈ శిక్షణను సక్రమంగా వినియోగించు కుం టే రాబోయే మూడు సంవత్స రాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తో మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. సెంట్రిం గ్ నిర్మాణం కోసం కావలసిన సామాగ్రి, ముడి సరుకుల, కో సం బ్యాంకు స్త్రీ నిధి మండల సమాఖ్య పీఎంఈజీపి పథ కాల కింద ఆర్థిక సహాయం అం దించడానికి తన వంతు సహా య సహకారాలు అందిస్తామని శిక్షణకు హాజరైన స్వయం స హాయక సంఘ సభ్యులకు, వా రి కుటుంబ సభ్యులకు. భరో సా ఇచ్చారు. జిల్లాలోని ప్రతి ఎంపీడీవోకు శిక్షణ పొందిన వారి యొక్క వివరాలను అన్ని మండలాల ఎంపీడీవోలకు పం పించి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘ సభ్యులకు వారి కుటుం బ సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో మొదటి ప్రాధాన్య త కల్పించడానికి ఒక సర్కుల ర్ జారీ చేస్తామని అన్నారు. సెంట్రింగ్ యూనిట్ శిక్షణను నేషనల్ కాంట్రక్షన్ ఆఫ్ అకా డమీ ట్రేట్కనర్ పి మహేష్ శిక్షణ కు హాజరైన మహిళలకు వారి కుటుంబ సభ్యులకు సెంట్రింగ్ నిర్మాణ పనులలో ఎన్ని రకాల



సెంట్రింగ్ ఉంటుంది, వాటిని ఏ విధంగా వాడాలి, నాణ్యత ప్ర మాణాలు ఎలా పాటించాలని వివరించారు. శిక్షణకు హాజరైన వారి సందేహాలను నివృత్తి చే స్తూ ప్రతి ఒక్క విషయాన్ని స్ప ష్టంగా శిక్షణ శిక్షకులకు వివరిం చారు. అనంతరం ఈ శిక్షణకు తీసుకుంటున్న మహిళలకు వారి కుటుంబ సభ్యులకు సెం ట్రింగ్ నిర్మాణం సమయంలో భద్రత కోసం కావలసిన హెల్మె ట్ డ్రెస్ సామాగ్రి భద్రపరచ డా నికి కావలసినటువంటి బ్యాగ్ ని టూల్స్ ని ఆర్ డి ఓ రాథోడ్ రవీందర్, న్యాక్ అసిస్టెంట్ డై రెక్టర్ పి స్వప్న రాణి చేతుల మీదుగా శిక్షణకు హాజరైన వారికి అందజేశారు. అనంత రం శిక్షణ తీసుకుంటున్న వారి తో ఫోటో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్డిఓ జాదవ గోవిందరావు, నాన్ ఫామ్ డిపిఎం వెంకట్, సాయి ప్రసాద్, ఫామ్ ఏపిఎం రా పెల్లి స్వామి, ఎస్విఈపి, ఏ పీఎం లు మాధవ్ రావు, పవర్ గణేష్, న్యాక్ సిబ్బంది రామ్ నారాయణ, రమేష్, దీపక్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** నిషేధిత మావోయిస్టు పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలింది. వరుసగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతలు అందరూ లొంగిపోతూనే ఉన్నారు. ఇంత కాలం అజ్ఞాతంలో ఉంటూ అ డవుల్లో తుపాకులు పట్టుకొని పోరాటం చేసిన మావో యిస్టు నేతలులు జనజీవన స్రవంతి లో కలుస్తూనే ఉన్నారు. అడవి బాట విడిచి ప్రజా బాట పడు తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ పరేషన్ కాగార్ పేరుతో పెద్ద ఎత్తున మావోయిస్టుల ఏరివేత కార్యక్రమానికి పూను కున్న నే పథ్యంలో మావోయిస్టు నేతలు వరుసగా క్యాగట్టి ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. 1984 నవంబర్లో మందమర్రికి చెందిన ఏఐటీయూసీ లీడర్ వీటీ అబ్రహం హత్య కేసులో అరెస్టై జై లు జీవితం గడిపారు. ఆ త ర్వాత వరంగల్ జైలు నుంచి ఆదిలాబాద్ సబ్ జైలుకు తర లించగా పీపుల్స్వార్ నేతలు నల్లా అదిరెడ్డి, హుస్సేన్, ముం జం రత్నయ్యతో కలిసి జైలు నుంచి తప్పించు కున్నారు. కొం తకాలానికి బయటకు వచ్చి హేమను పెండ్లి చేసుకొని సా ధారణ జీవితం గడిపారు. తిరిగి హైదరాబాద్ లో అరెస్టు అయిన ఆయనకు చర్లపల్లి జై లులో పీపుల్స్ వార్ అగ్రనేత శాకమూరి అప్పారావు తదితరులతో ఏర్పడిన పరిచయంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయా రు. సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) పునరుద్ధరణ బాధ్య తను



మావోయిస్టు పార్టీ ఆయ నకు అప్పగించింది. ఇందులో భాగంగా రిక్రూట్మెంట్ కూడా నిర్వహించారు. అనేక కార్మిక పోరాటాలకు నాయకత్వం వ హించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మావోయిస్టు లతో శాంతిచర్చల నేపథ్యంలో ఆసిఫాబాద్ సమీపంలోని మో వాడ్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రకాశ్ అధ్యక్ష త వహించారు. అయితే శాంతి చర్చలు విఫలమవడంతో మ ళ్లీ అజ్ఞాతంలో వెళ్లారు. కాగా, వయస్సు మీదపడటంతో పా టు షుగర్ వ్యాధితో బాధ పడు తున్న ఆయన అనారోగ్య సమ స్యలతో లొంగిపోవాలని నిర్ణ యించుకున్నట్టు తెలుస్తున్నది. ఆయనపై తెలంగాణ ప్రభు త్వం రూ. 25లక్షల రివార్డు ప్రకటించింది.



# పెంబి రాజ్ గోండు సేవాసమితి కార్యవర్గం ఏర్పాటు

**ఖానాపూర్ (పెంబి) అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా పెంబి మండలం రాజ్ గోండు సేవాసమితి కార్యవర్గాన్నిజిల్లా అధ్యక్షుడు ఆత్రం రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి ఆత్రం భీంరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు గౌరవాధ్యక్షుడుకుమురం దేవరావ్ అధ్యక్షుడునైతం గుర్గు వైస్ ప్రెసిడెంట్తొడసం కేసోరావు ప్రధాన కార్యదర్శి తొడసం గణపతి వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం పగ్గు కోశాధికారి వెడ్మ శేఖర్ జాయింట్ సెక్రటరీటెకం శ్రీను ప్రచార కార్యదర్శి ఆత్రం విశ్వనాథ్ సాంస్కృతిక కార్యదర్శి ప్రేంద్రం జంగు సభ్యులుగా మెస్రం షేకు పెందుర్ రఘునాథ్ కత్తిలే లక్ష్మణ్ తుడసం రాజు మెస్రం మారుతి తొడతం రాజు నైతం రాజు మండడీ కోసేరావు హేమ ఇస్రు తదితరులను ఎన్నుకున్నారు

# ప్రభుత్వ కొత్త పథకం...

**బజార్ హత్నూర్, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** భారత ప్రభుత్వం గత శనివారం రోజునుంచి కొత్త పథకం అమలులోకి తీసుక వచ్చింది. భారతదేశంలో రక్త అవసరాలకు "104" ప్రత్యేక నంబర్ కానుంది. ఈ మేరకు "%దీశ్రీశీశీంబిూఅబిఝశ్రీశ్రీ%" అనేది సేవ పేరు. ఈ నంబర్కు కాల్ చేసిన తర్వాత,40 కిలోమీటర్ల పరిధిలో, నాలుగు గంటల్లోపు రక్తం డెలివరీ అవుతుంది. ఒక బాటిల్ కు రూపాయలు 450- 00లు, రవాణా ఖర్చు రూపాయలు. 100- 00లు ఉంటుంది. ఈ పథకం ద్వారా పలువురికి లాభం చేకూరనుంది. ఈ సౌకర్యం చాలా మంది ప్రాణాలను కాపాడుతుంది.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 28 ,( ప్రజాజ్యోతి ):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అలవికాని బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కి 2 సంవత్సరాలు గడుస్తున్నా, హామీల అమలులో వైఫల్యం చెందారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి, అరాచకాలు, కుంభకోణాలు పెరిగిపోయాయని, మంత్రులకు ముఖ్యమంత్రి గారికి కమీషన్లు, అవినీతి మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమం పట్ల లేదని ఎద్దేవా చేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతూ, మోదీ గారి నాయకత్వంలో ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఏర్పడిందని అన్నారు . బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపిస్తే బీజేపీ తరపున మరో ప్రజా గొంతుకగా మాకు బలం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 1 నుంచి ఆధార్ రూల్స్ మారుతున్నాయి

**ఇకపై ఇంటి నుంచే**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** ఆధార్ సంస్థ యు ఐ డి ఏ ఐ నవంబర్ 1 నుంచి కొన్ని కొత్త రూల్స్ అమలు చేయనుంది. ఇందులో భాగంగా ఇంటి నుం చే ఆధార్ కార్డుకు సంబంధిం చిన వివరాలు అప్‌డేట్ చేసు కోవచ్చు. ఆధార్ సెంటర్ల వద్ద క్యూలో నిల్చొనే పని లేకుండా అప్‌డేటింగ్ ప్రాసెస్ ఇప్పుడు సింపుల్ అయింది. మీ పేరు, చిరునామా, పుట్టిన తేదీ లేదా మొబైల్ నంబర్.. ఇలా ప్రతిదీ ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో అప్ డేట్ చేసుకోవచ్చు.దీంతో పా టు మరికొన్ని రూల్స్ కూడా మారబోతున్నాయి.

**అవేంటంటే..**

గవర్నమెంట్ ఐడీ ఉపయో గించి.. ఆధార్ లో ఏవైనా కరెక్ష న్స్ చేసుకోవాలంటే.. దాని కో సం మీరు ఆధార్ సేవా కేంద్రా నికి వెళ్లాల్సి ఉండేది. ఇప్పు డు, మొత్తం ప్రక్రియను ఆన్ లైన్ లో చేయవచ్చు. కార్డుదా రులు తమ వివరాలు మార్చు కోవడం కోసం ప్రభుత్వ గుర్తిం పు కార్డులను ఉపయోగించా ల్సి ఉంటుంది. పాన్ కార్డ్, పా స్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం వంటి అధికారిక ప్రభుత్వ ప త్రాలు సాయంతో మీరు మీ ఆ ధార్ వివరాలను అప్ డేట్ చే సుకోవచ్చు. అలాగే అప్ డేట్ ఛార్జీలు కూడా కొన్ని మారా యి. పేరు, చిరునామా లేదా మొబైల్ నంబర్ అప్ డేట్ కి రూ. 75 లు, వేలిముద్రలు, ఐరి స్ స్కాన్ లేదా ఫొటో అప్ డేట్ కి రూ. 125 లు, 5 నుండి 7 సంవత్సరాల వయస్సు గల



పిల్లలకు, 15 నుండి 17 సంవ త్సరాల వయస్సు గల పిల్లల కు బయోమెట్రిక్ అప్ డేట్ ఉ చితం. ఆధార్ రీప్రింట్ అభ్యర్థ నలకు రూ. 40 లు, ఆధార్%-% పాన్ లింక్ నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చే కొత్త నిబంధ నల ప్రకారం ప్రతి ఒక్కరూ త మ పాన్ కార్డుని ఆధార్ కార్డు తో లింక్ చేయాలి. ఈ ప్రాసెస్ డిసెంబర్ 31, 2025 కల్లా పూ ర్తి చేయాలి. ఒకవేళ లింక్ చే యకపోతే జనవరి 1, 2026 నుండి పాన్ కార్డ్ చెల్లదు.

**ఈజీ కేవైసీ**

నవంబర్ 1 నుంచి కేవైసీ ప్రా సెస్ చాలా ఈజీ అవ్వనుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సం స్థలకు కెవైసీ(కెవైసి) చేయడా నికి ఇక నుంచి ఆధార్ నెంబర్ సరిపోతుంది. ఆధార్ నెంబర్ ఉపయోగించి ఓటీపీ ద్వారా ధృవీకరించి కెవైసీ పూర్తి చే యొచ్చు. అలాగే వీడియో క న్ఫర్మేషన్ లేదా ఫేస్ టు ఫేస్ వెరిఫికేషన్ ద్వారా కూడా కేవై సీ పూర్తి చేయొచ్చు.

# సీఎంఆర్ సరఫరా వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎం ఆర్ ) సరఫరా ప్రక్రియ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారు లు, రైస్ మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగ ళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సి.ఎం.ఆర్ సరఫ రా పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్ర కారం సన్నబియ్యం మిల్లింగ్, సరఫరా పనులను నిర్దిష్ట గడు వుల్లో పూర్తి చేయాలని సూచిం చారు. సివిల్ సప్లై కమిషనర్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మిల్లర్లు సి.ఎం.ఆర్ సరఫరా చే యకపోతే ఆర్ఆర్ చట్టం కింద చర్యలు తప్పవని హెచ్చరించా రు. 2023%-%24 సీజన్‌కు సం బంధించిన మిగిలిన నాన్ అ కౌంటెడ్ మిల్లర్ల వద్ద ఉన్న సన్న బియ్యాన్ని తక్షణం సరఫరా చే యాలని ఆదేశించారు. డిసెంబ ర్ చివరి నాటికి వంద శాతం సి.ఎం.ఆర్ సరఫరా పూర్తి చే యాలని కలెక్టర్ స్పష్టం చేశా రు. ప్రతి వారం మిల్లర్లు తమ సరఫరా పురోగతిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి నివేదికలు స మర్పించాలనీ ఆదేశించారు. బ్యాంకు రుణ సౌకర్యాల విని యోగంలో మిల్లర్లు తమ మి ల్లింగ్ సామర్థ్యం, ఎఫ్ సి ఐ మార్గదర్శకాల మేరకే రుణాల ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దే శించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని, నిర్ల క్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లర్లు సక్ర మంగా సన్నబియ్యం మిల్లింగ్ చేసి, సమయానికి సివిల్ సప్లై గో దాములకు అంద జేసేలా చ ర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జిల్లా సివిల్‌సప్లై అధికారి నందిని, డిఎం సుధా రాణి, అధికారులు, పలు రైస్ మిల్లర్ల సంఘ ప్రతినిధులు, త దితరులు పాల్గొన్నారు.





# నేషనల్ ట్రైబల్ కనో స్ప్రింట్ ఛాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ అక్టోబర్ 28( ప్రజా జ్యోతి):** జాతీయ గిరిజన కోనస్ప్రెట్ ఛాంపియన్షిప్ పోటీలు హైదరాబాద్ హుస్సేన్ సాగర్ మొదలవుతున్న 2025 ప్రారంభోత్సవ వేడుకలలో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సభ్యా సాచి ఘోష్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలు ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీతామహాలక్ష్మి అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి జాయింట్ డైరెక్టర్ డా. వి. సముజ్వల, సి ఈ బాలు నాయక్ ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సీనియర్ సివిల్ జడ్జి రాధిక**

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు. మంగళవారం రోజున పొట్టపెల్లి (కే) గ్రామ పంచాయతీని సందర్శించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఏవైనా భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అమ్మాయిలు చదువుతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని అలాగే ఆటపాటలలో ముందుండాలని అన్నారు. కష్టపడి చదివి మంచి ఉన్నతమైన స్థాయిలో ఎదగాలని అన్నారు. అలాగే బాల్యవివాహాలను నిర్మూలించాలని అమ్మాయిలకు18 సంవత్సరాలు నిండి మగవారికి 21 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే వివాహాలను చేయాలని అన్నారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసినచో 10 98 నెంబర్ కి ఫోన్ చేసి తెలిపినచో వారిపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామన్నారు. మాకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించిన వ్యక్తుల ఫోన్ నెంబర్ ను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంపీఓ అమీర్ ఖాన్, అడ్వకేట్లు లింగాగౌడ్, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, కేజీబీవీ ఎస్ ఓ నవిత, పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, అంగన్వాడీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాన్ని సందర్శించిన సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలో ని గ్రంథాలయాన్ని మంగళ వా రం జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ మల్లెపూల నర్సయ్య సం దర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో రిజిస్టర్లను పరి శీలించారు. గ్రంథాలయానికి రోజు ఎంత మంది వస్తున్నార ని, బుక్స్ అందుబాటులో ఉ న్నాయా లేదా అని గ్రంథాలయ సిబ్బందిని వాకబు చేశారు. ఏ మైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అ న్నారు. నిరుద్యోగులు స్టడీ కో చింగ్ కు ప్రిపేర్ అయ్యేవారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పి స్తామని, ఇక్కడే చదువుకునే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అనంతరం ఆయనకు గ్రంథాల య సిబ్బంది, నాయకులు శా లువాతో సన్మానించారు ఈ కా ర్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, అను పట్ల సంజీవ్, గట్టు అశోక్, రమేష్, యువ నాయ కులు ఎండి సద్దాం, లైబ్రేరియ న్ శ్రీకాంత్, గ్రంథాలయ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.








# రెండు రోజుల్లో సోయా కొనుగోలు

**నియోజకవర్గంలో వంద వరి కొ నుగోలు కేంద్రాలు**

**మండలానికి రెండు మొక్క జొ న్న సోయా కొనుగోలు కేంద్రాలు**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** రైతులకు మద్దతు ధర రావాల న్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాల సౌజన్యంతో రెండు రోజుల్లో ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. తుఫానువ ర్షాల కారణంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేసిందన్నారు. కొను గోలు కేంద్రాల వద్ద రైతులకు ఇ బ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. వరి కొనుగోళ్లకు ఇబ్బందులు కలగకుండా నియోజకవర్గంలో మూడు, నాలుగు గ్రా మాలకు ఒకటి కలుపుకొని 100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా మండలానికి రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. పత్తి కొనుగోళ్లను త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల వి షయంలో ఈపాటికి జిల్లా ఇ న్చార్జ్ మంత్రికి, వ్యవసాయశాఖమంత్రికి విన్నవించడం తోపాటు, అధికారులకు చెప్ప డం జరిగిందన్నారు.రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్మాలని సూచించారు.

# అదివాసి యువతిని కుల దుర హంకారంతో హత్య చేసిన నిం దితులను కఠినంగా శిక్షించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం లోని గెర్రె గ్రామానికి చెందిన తలాండే శ్రావణి రాణి ని కుల దురహాంకార హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రుం నీలాదేవి పోలీసులను ఆదేశించారు. నిండు గర్భిణీ




శ్రావణిని గొడ్డలి తో నరికి హ త్య చేసిన విషయం తెలుసు కున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, కమిషన్ సభ్యురాలు కు స్రం నీలాదేవి మంగళవారం గె ర్రె గ్రామానికి చేరుకొని వారి కు టుంబాన్ని పరామర్శించి హ త్య సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజ న మహిళను నిండు గర్భిణిని, పుట్టబొయే బిడ్డను హత్య చే సిన శివార్ల సత్తయ్య ను, సహ కరించిన వారందరిని అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని క మిషన్ సభ్యురాలు కుస్రం నీ లాదేవి ఆదేశించారు. ఈ సంద ర్భంగా నీలాదేవి మాట్లాడుతూ వారి కుటుంబానికి భరోసా క ల్పిస్తూ నష్ట పరిహారం వెంటనే అందించాలని,జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు. ఈ హ త్యలో పాల్గొన్న వారందరిని అ రెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. మహిళల పై రో జు రోజుకు దాడులు పెరిగి పో తు న్నాయని, నేటి ఆధునిక యుగంలో కుల దురహంకార హత్యలకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకొవాల్సి న దుస్థితి నెల కొందన్నారు. ప్రతి మండలంలో పౌర హక్కు ల దినోత్సవం జరపాలని, ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చూడాలని అన్నారు. కాగజ్ నగర్ డిఎస్పీ వాహిదు ద్దీన్, ఎస్సై, విక్రమ్ వివిధ గిరి జన సంఘాల నాయకులు పా ల్గొన్నారు.